**పత్రికా ప్రకటన**
**07.07.2026**

## ఉప్పల్ మెట్రో డిపోను సందర్శించి మెట్రో కార్యకలాపాలను సమీక్షించిన హెచ్ఎంఆర్ఎల్ అదనపు ఎండీ శ్రీ అజిత్ రెడ్డి

హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) అదనపు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బి. అజిత్ రెడ్డి, హైదరాబాద్ మెట్రో రైల్ నెట్‌వర్క్ ఆపరేషన్లు, నిర్వహణ, భద్రతా వ్యవస్థలను సమీక్షించేందుకు ఈరోజు (మంగళవారం) ఉప్పల్ మెట్రో డిపోను సందర్శించారు. ఈ పర్యటన సందర్భంగా, ఆయన ఆపరేషన్స్ కంట్రోల్ సెంటర్ (ఓసిసి), కమాండ్ కంట్రోల్ సెంటర్ (సీసీసీ)లను పరిశీలించారు. రియల్-టైమ్ రైలు కార్యకలాపాలు, సిగ్నలింగ్ వ్యవస్థలు, భద్రతా నిఘా, అత్యవసర ప్రతిస్పందన యంత్రాంగాలు, మొత్తం నెట్‌వర్క్ నిర్వహణపై అధికారులు ఆయనకు వివరించారు. హెచ్ఎంఆర్ఎల్ అధికారులతో పాటు, శ్రీ కె.వి.బి. రెడ్డి, ఇతర సీనియర్ ప్రతినిధులతో కూడిన ఎల్&టి మెట్రో రైల్ హైదరాబాద్ (L&TMRHL) మరియు కియోలిస్ బృందంతో అదనపు ఎండీ శ్రీ అజిత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎల్&టిఎంఆర్ హెచ్ఎల్ మరియు కియోలిస్ అధికారులు మెట్రో రైలు కార్యకలాపాలు, ప్రయాణీకుల సేవలు, నిర్వహణ వ్యవస్థలు, కార్యాచరణ నియంత్రణ, భద్రతా నియమావళి, డిపో సౌకర్యాలు మరియు మెట్రో కార్యకలాపాల ఆర్థిక అంశాలను వివరిస్తూ హైదరాబాద్ మెట్రో రైలు కార్యకలాపాలపై సమగ్రమైన ప్రజెంటేషన్ ఇచ్చారు. అదనపు మేనేజింగ్ డైరెక్టర్ వివిధ కార్యాచరణ మరియు నిర్వహణ అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ పర్యటనలో భాగంగా, శ్రీ బి. అజిత్ రెడ్డి రోలింగ్ స్టాక్, ఇతర కీలక మౌలిక సదుపాయాల కోసం అనుసరిస్తున్న నిర్వహణ పద్ధతులను తెలుసుకోడానికి మెయింటెనెన్స్ వర్క్‌షాప్, వీల్ లేత్ వర్క్‌షాప్ (వీల్ గ్యారేజ్)ను పరిశీలించారు. మెట్రో రైల్ నిర్వహణ నిపుణులు, అధికారులు అవలంబిస్తున్న నిర్వహణ ప్రమాణాలను, కార్యాచరణ సామర్థ్యాన్ని ఆయన అభినందించారు. ఈ పర్యటనలో హెచ్ఎంఆర్ఎల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ శ్రీ డి.వి.ఎస్. రాజు; చీఫ్ సిగ్నల్ & టెలికమ్యూనికేషన్ ఇంజనీర్ శ్రీ ఎస్.కె. దాస్; చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ ఆనంద్ మోహన్; చీఫ్ ఇంజనీర్ (FAC) శ్రీ సాయప రెడ్డి; జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) శ్రీ శ్రీనాథ్ రెడ్డి, తదితర హెచ్ఎంఆర్ఎల్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

<<>>

**PRESS RELEASE**

**Dt: 07.07.2026**

**HMRL Additional MD Sri Ajith Reddy Visits Uppal Metro Depot and reviews Metro Operations**

The Additional Managing Director of Hyderabad Metro Rail Limited (HMRL), Sri B. Ajith Reddy, visited the Uppal Metro Depot today (Tuesday) to review the operational, maintenance, and safety systems of the Hyderabad Metro Rail network. During the visit, he inspected the Operations Control Centre (OCC) and the Command Control Centre (CCC), where he was briefed on real-time train operations, signalling systems, security surveillance, emergency response mechanisms, and overall network management. He also held a review meeting with senior officials of L&T Metro Rail Hyderabad (L&TMRHL) and the Keolis team, including Sri K.V.B. Reddy and other senior representatives, along with HMRL officials.The L&TMRHL and Keolis teams made a comprehensive presentation on Hyderabad Metro Rail operations, covering train operations, passenger services, maintenance systems, operational control, safety protocols, depot facilities, and the financial aspects of metro operations. The Additional Managing Director reviewed the presentations and interacted with the officials on various operational and management aspects. As part of the visit, Sri B. Ajith Reddy inspected the Maintenance Workshop and the Wheel Lathe Workshop (Wheel Garage) to gain first-hand knowledge of the maintenance practices adopted for rolling stock and other critical infrastructure. He appreciated the maintenance standards and operational efficiency maintained by the teams.

The visit was attended by senior HMRL officers including Sri D.V.S. Raju, Chief Electrical Engineer; Sri S.K. Das, Chief Signal & Telecommunication Engineer; Sri Anand Mohan, Chief Project Manager; Sri Sayapa Reddy, Chief Engineer (FAC); and Sri Srinath Reddy, General Manager (Security).

<<>>


L&T Metro Rail


B. Ajith Reddy
Additional MD - HMRL






IBL – 02
INSPECTION BAY LINE-02
FIRST AID ROOM
IBL – 01

